క్లుప్తంగా

ఆదాలను కలిసిన ముస్లింలు



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): మిలాద్ – ఉన్ – నబీ సందర్భంగా పలువురు ముస్లింలు శుక్ర వారం నెల్లూరు మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని నగరంలోని ఆయన కార్యాలయంలో కలిశారు. ఆదాల వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, కొండేటి నరసింహా రావు, స్వర్ణ జీవన్ ప్రసాద్, షేక్ కరీం, షేక్ మొయినుద్దీన్, షేక్ అల్లాభక్షు, షేక్ షబ్బీర్, చెరుకూరి మధు, బెల్లంకొండ వెంకయ్య, నాని, ముత్తంగి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

మెగా ఉచిత వైద్యశిబిరం రేపు



వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

నెల్లూరు(అర్బన్): ఈనెల 7వ తేదీ ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నెల్లూరు సరస్వతి నగర్‌లోని రత్నం స్కూల్ ఎదురుగా ఉన్న చెన్నై హాస్పిటల్స్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌లో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని ఆ సెంటర్ అధినేత ఎస్వీ రమేష్‌బాబు తెలిపారు. శుక్రవారం సెంటర్‌లో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. రమేష్‌బాబు మాట్లాడుతూ చెన్నైలోని ప్రైమ్ ఇండియన్ హాస్పిటల్స్ సహకారంతో శిబిరం జరుగుతుందన్నారు. పలువురు వైద్యులు వస్తారన్నారు. డాక్టర్ కన్సల్టేషన్‌తోపాటు ఖరీదైన లివర్ ఫైబ్రోసిస్ స్కాన్, ఈసీజీ, షుగర్, బీపీ లాంటి పరీక్షలు ఉచితంగా చేసి మందులు పంపిణీ చేస్తామన్నారు. 93999 99951, 89772 09990 నంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రైమ్ ఇండియా హాస్పిటల్‌కు చెందిన ప్రతినిధులు దామోదర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా కల్యాణోత్సవం



నెల్లూరు(బృందావనం): శ్రవణా నక్షత్రం సందర్భంగా బాలాజీ నగర్‌లోని సీతారామస్వామి మందిరంలో శుక్రవారం శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఉభయకర్తలుగా కోట సత్యనారాయణ – సుభాషిణి దంపతులు వ్యవహరించారు. కార్యక్రమాలను ఆ మందిర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు తన్నీరు మస్తాన్‌రావు, సోమిశెట్టి వెంకటరత్నం, కోశాధికారి కొప్పరపు శివప్రసాద్ తదితరులు పర్యవేక్షించారు.

రాజరాజేశ్వరి సన్నిధిలో విశేష పూజలు



నెల్లూరు(బృందావనం): రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం రాహుకాల ఉద్యాపన పూజను విశేషంగా నిర్వహించారు. త్రయోదశి సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని మీనాక్షి సుందరేశ్వరస్వామి ఆలయంలో సాయంత్రం వివిధ పూజా కార్యక్రమాలు జరిగాయి.

➡ సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం సాయంత్రం 4:30 గంటలకు ఆలయం మూసివేస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్దనరెడ్డి తెలిపారు.

చిన్నవెండి నంది ఉత్సవం



నెల్లూరు(బృందావనం): మూలాపేటలోని భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరాలయంలో శుక్రవారం త్రయోదశి సందర్భంగా స్వామికి అభిషేకార్చనలు, పూజలు విశేషంగా నిర్వహించారు. విశేషాలంకారంలో కొలువైన స్వామికి రాత్రి చిన్నవెండి నంది ఉత్సవం, నగరోత్సవం వైభవంగా జరిగింది. కార్యక్రమాలను ఆ దేవస్థాన కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు.

విద్యుత్ స్తంభాల తొలగింపు



నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని వెంకటేశ్వరపురం నుంచి జనార్దనరెడ్డి కాలనీకి వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలో రోడ్డుకు అడ్డుగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను తొలగించారు. వాటి వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయంపై ఇటీవల సాక్షిలో 'నడిరోడ్డుపై విద్యుత్ స్తంభాలు' అనే శీర్షికతో కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. దీంతో నెల్లూరుటౌన్ – 2 డీఈఈ సునీల్‌కుమార్ ఆదేశాల మేరకు సిబ్బంది శుక్రవారం స్తంభాలను తొలగించారు.

సాక్షి ఎఫెక్ట్..

కలిసికట్టుగా.. సరదాగా..

- అపార్ట్‌మెంట్లలో ఉండేందుకు జనం ఆసక్తి
- నగరంలో వందల సంఖ్యలో..
- ఫంక్షన్లు, పండగల్లో అందరూ సందడిగా..
- ఇటీవల కోలాహలంగా వినాయకచవితి

నెల్లూరు సిటీ: ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిశాము.. అనే పాటకు అపార్ట్‌మెంట్లు అద్దం పడుతున్నాయి. కులమతాలు వేరైనా అంతా ఒకే కుటుంబం అన్నట్టుగా కలిసిమెలిసి ఉంటున్నారు. పండగల్ని కలిసి సందడిగా చేసుకుంటున్నారు. అన్న, అక్క, చెల్లి, వదినా అంటూ మహిళలు సొంత మనుషుల్లా పిలుచుకుంటుండగా, మగవారైతే అన్న, తమ్ముడు, బాబాయ్, బావా అంటూ ఆప్యాయంగా పలకరించుకోవడం ఇక్కడ చూడొచ్చు.

చాలాచోట్ల..

నెల్లూరు నగరంలో వందల సంఖ్యలో అపార్ట్‌మెంట్లున్నాయి. అనేకమంది వాటిల్లో ఉండేందుకు ఇష్టపడుతున్నారు. అత్యధికంగా స్టోన్‌హౌస్‌పేట, బాలాజీ నగర్, చిల్డ్రన్స్ పార్క్, మాగుంట లేఅవుట్, నవాబుపేట, కొండాయపాళెంగేటు, చిన్నబజారు, పెద్దబజారు, పొదలకూరురోడ్డు తదితర ప్రాంతాల్లో ఉన్నాయి. గత ఐదు సంవత్సరాల్లో చాలా నిర్మాణాలు జరిగాయి. వీటిల్లో ఉద్యోగ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులు, విదేశాల్లో ఉంటున్న వారికి చెందిన తల్లిదండ్రులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, వ్యాపారస్తులు, డాక్టర్లు, బ్యాంక్ సిబ్బంది అధికంగా ఉంటున్నారు.

ఒకే కుటుంబంలా..

భోగి, సంక్రాంతి, ఉగాది, దసరా, వినాయకచవితి, దీపావళి, శ్రీరామనవమి, రంజాన్, క్రిస్మస్ పండగలను అపార్ట్‌మెంట్ వాసులు ఒకే కుటుంబంలా కలిసిమెలిసి చేసుకుంటున్నారు. సంక్రాంతి పండగకు పిండి వంటల తయారీలో ఒకరికొకరు సహాయం చేసుకుంటూ పల్లెటూరు వాతావరణాన్ని తలపిస్తున్నారు. ఇటీవల వినాయకచవితి సందర్భంగా ప్రతి అపార్ట్‌మెంట్‌లో విగ్రహాలను పెట్టి ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఉట్టి మహోత్సవాలను ఏర్పాటు చేశారు.



వాసవి ఎన్‌క్లేవ్‌లో వినాయకచవతి వేడుకలు

సాయం చేసుకుంటూ..

అపార్ట్‌మెంట్ వాసుల్లో వివాహాలు, పుట్టిన రోజులు, షష్టిపూర్తి తదితర ఫంక్షన్లలో ఒకరికొకరు సహాయం చేసుకుంటుంటారు. పెళ్లికి సంబంధించి చీరలు, ఆభరణాలు, ఏ వస్తువు కొనాలన్నా ఇతరుల నిర్ణయాలను అడిగి తెలుసుకుంటారు. బంధువుల కంటే ఎక్కువగా తోటి ఫ్లాట్‌లో ఉండే వారికి ప్రాధాన్యం ఇవ్వడం కనిపిస్తోంది. ఇక సెలవులు వచ్చాయంటే అనేకమంది కలిసి విహారయాత్రకు వెళ్లడం జరుగుతోంది.

వారానికో, నెలకో సమావేశం

కొన్ని అపార్ట్‌మెంట్లలో వారానికి, నెలకో సమావేశం కచ్చితంగా నిర్వహిస్తుంటారు. దీనిని అధ్యక్షుడు ఏర్పాటు చేస్తాడు. నిర్వహణ కమిటీని ఏర్పాటు చేసుకుని ఎవరి బాధ్యతలు వారు చూస్తుంటారు. అపార్ట్‌మెంట్లలో ఉండే సమస్యలను అడిగి తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారు. ఇక్కడ భద్రత చాలా కీలకం. బయట వ్యక్తులు లోనికి వచ్చే సమయంలో సమాచారాన్ని వాచ్‌మెన్లు తప్పనిసరిగా తీసుకోవాలి. అదే విధంగా ప్రతి అపార్ట్‌మెంట్లో సీసీ కెమెరాలను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసుకుంటే నేరాలకు అడ్డుకట్ట పడుతుంది



అపార్ట్‌మెంట్‌లో వరలక్ష్మి వ్రతం చేసుకుంటున్న మహిళలు



నెల్లూరులోని అపార్ట్‌మెంట్



నిమజ్జనోత్సవంలో సెల్ఫీ

సాయం చేస్తున్నారు



మా పిల్లలు ఇతర ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తూ దూరంగా ఉన్నారు. పండగ సమయాల్లో వస్తుంటారు. అయితే అపార్ట్‌మెంట్‌లోని వారు కుటుంబ సభ్యుల్లా ఉంటారు. ఏ చిన్న కష్టం వచ్చినా మేమున్నామంటూ సహాయం అందిస్తున్నారు.

– సుబ్బరాజు, సుబ్బరత్నమ్మ దంపతులు

కలిసి పండగ చేసుకుంటాం



ఏ పండగనైనా అపార్ట్‌మెంట్ వాసులమంతా కలిసి జరుపుకొంటాం. పండగ సమయంలో ఒకరికొకరు సహాయం చేసుకుంటూ కుటుంబ సభ్యుల్లా కలిసిమెలిసి ఉంటాం.

– ఝాన్సీ, స్టోన్‌హౌస్‌పేట

ఘనంగా ఫెస్టివల్స్



పండగకు కొద్దిరోజుల ముందు కూర్చొని మాట్లాడుకుని ఘనంగా చేసేందుకు ఏర్పాట్లు చేస్తాం. ఏదైనా కష్టమొచ్చినా ఒకరికొకరం సహాయం చేసుకుంటుంటాం. – వేముల విజయలక్ష్మి

విహారయాత్రకు వెళ్తుంటాం



సెలవులు వచ్చినప్పుడు మా పిల్లలు, అపార్ట్‌మెంట్‌లోని అందరం సినిమాలకు, విహారయాత్రలకు వెళ్తుంటాం. ఎక్కడికెళ్లినా సంతోషంగా కుటుంబ సభ్యుల్లా అన్యోన్యంగా ఉంటాం.

– పద్మావతి, పప్పులవీధి

ఒక కుటుంబంగా ఉంటున్నాం



ఈ రోజుల్లో ఉమ్మడి కుటుంబాల్లేవు. అయితే అపార్ట్‌మెంట్లలో తాము ఉమ్మడి కుటుంబంలా నివసిస్తున్నాం. ఇది మంచి పరిణామం.

– కె.హర్షిత్, కనకదుర్గా రెసిడెన్సీ

అపార్ట్‌మెంట్ సురక్షితం



ఇండివిజివల్ ఇళ్ల కన్నా అపార్ట్‌మెంట్లే సురక్షితం. బయట వ్యక్తులు ఎవరు వస్తున్నారో, లేదో చూసేందుకు వాచ్‌మెన్ ఉంటారు. అదే విధంగా ఎక్కువమంది ఉండటంతో ఇబ్బందులుండవు.

– దాసా ధనలక్ష్మి, వాసవి ఎన్‌క్లేవ్

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని 33/11 కేవీ సరస్వతీనగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ టెక్కేమిట్ట ఫీడర్‌లో మరమ్మతులు చేస్తున్న కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని నెల్లూరు టౌన్ ఈఈ శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెక్కేమిట్ట, క్రాంతినగర్, పరిసర ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు సరఫరా నిలిపివేస్తారన్నారు. వినియోగదారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకుని సిబ్బందికి సహకరించాలని కోరారు.

నేత్రదానం



పెంచలయ్య (ఫైల్)

నెల్లూరు(అర్బన్): నెల్లూరు నగరానికి చెందిన యెల్లంపల్లి పెంచలయ్య (59) దర్గామిట్టలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. కుటుంబ సభ్యులు రాజా, కుమార్తె సుజాతలు ఆయన నేత్రాలను ఆస్పత్రికి దానం చేశారు. దీంతో ఎల్వీ ప్రసాద్ ఐ ఆస్పత్రి టెక్నీషియన్ సునీల్ పెంచలయ్య నేత్రాలను సేకరించి కుటుంబ సభ్యులకు సర్టిఫికెట్‌ను అందించారు.

సెల్ టవర్‌ను తొలగించాలంటూ..



నెల్లూరు (బారకాసు): తమ ఇళ్ల మధ్య ఏర్పాటు చేసిన సెల్ టవర్‌ను తొలగించాలని హరనాథపురం 2వ వీధి వాసులు డిమాండ్ చేశారు. టవర్ ఏర్పాటు చేసిన భవనం వద్దకు శుక్రవారం చేరుకుని ఆందోళన తెలిపారు. నగరపాలక సంస్థ అధికారులు స్పందించాలని కోరారు.

త్వరలో నెల్లూరుకు రింగ్ రోడ్డు

నెల్లూరు(బారకాసు): నెల్లూరుకు త్వరలోనే రింగురోడ్డు తీసుకొస్తామని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. శుక్రవారం నుడా కార్యాలయంలో సికాన్ ప్రైవేట్ లిమిటెడ్ సభ్యులు, నుడా అధికారులతో కోటంరెడ్డి సమావేశం నిర్వహించారు. రెండు, మూడు మార్గాలను వారు చూపించగా మంత్రి నారాయణతో సమగ్రంగా చర్చిస్తామని కోటంరెడ్డి తెలిపారు.

స్వచ్ఛంద నేత్రదానం సంప్రదాయంగా మారాలి

- జిల్లా అంధత్వ నివారణ సంస్థ డాక్టర్ శార్వాణి

నెల్లూరు(అర్బన్): స్వచ్ఛంద నేత్రదానాన్ని కుటుంబ సంప్రదాయంగా మార్చుకోవాలని జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారి డాక్టర్ శార్వాణి అన్నారు. ఆ సంస్థ, పీహెచ్‌పీ (పీఎంపీ) సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లూరులోని వేదాయపాళెంలోని నెల్లూరు స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహించారు. పోస్టర్లు ఆవిష్కరించిన అనంతరం శార్వాణి మాట్లాడుతూ ఎవరైనా మరణించిన ఆరు గంటల్లోపు నేత్రాలను దానం చేస్తే మరో ఇద్దరి అంధులకు చూపును ప్రసాదించవచ్చన్నారు. శ్రీలంకలో నేత్రదానం చేసేవారి సంఖ్య చాలా ఎక్కువగా ఉందన్నారు. అయితే సంప్రదాయాల పేరిట మనదేశంలో అతితక్కువ మంది మాత్రమే నేత్రదానం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్, సభ్యులు రామరఘురామయ్య, శంకరరావు, నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ మల్లికార్జున, ట్యూటర్స్ శిల్ప, సుప్రియ, విద్యార్థినులు పాల్గొన్నారు.



పోస్టర్లను ప్రదర్శిస్తున్న శార్వాణి తదితరులు

32వ డివిజన్‌లో అన్నదానం

నెల్లూరు సిటీ: మిలాద్ – ఉల్ – నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని రూరల్‌లోని 32వ డివిజన్‌లోని వెంగళరావునగర్‌లోని ఎన్‌టీటీ కాలనీ 6వ వీధిలో మదర్సా బైతుల్ ఖురాన్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదానం చేశారు. వైఎస్సార్‌సీపీ రూరల్ సయన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రూరల్ మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ రజాక్, 32వ డివిజన్ ఇన్‌చార్జి ముజాఫర్, నాయకులు మస్తాన్, యాసిన్, సమీ, షఫీ, కలీం, అయూబ్, జావిద్, రూరల్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు నవీన్‌కుమార్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, అలీమ్, ఇలియాజ్ మొహమ్మద్ జుబేర్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న విజయకుమార్‌రెడ్డి

నెల్లూరులో శాంతి సందేశ ర్యాలీ

నెల్లూరు(అర్బన్): మిలాద్ – ఉల్ – నబీని పురస్కరించుకుని శుక్రవారం నెల్లూరు 29వ డివిజన్ మహాత్మా గాంధీ నగర్ వీధుల్లో పెద్ద సంఖ్యలో మైనార్టీలు శాంతి సందేశ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీనగర్ మదర్సా తీబుల్ ఇస్లాం అధ్యక్షుడు సయ్యద్ జిలానీబాషా మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా 27 సంవత్సరాలుగా ర్యాలీ, అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. ప్రవక్త సందేశానికి అనుగుణంగా ప్రతి ముస్లిం పేదవారికి సాయపడాలని కోరారు. దైవ ప్రార్థన చేయాలని, మరొకరికి చెడు తలపెట్టరాదన్నారు. కార్యక్రమంలో మహాత్మా గాంధీనగర్ పెద్ద మసీదు ముతవల్లీ హాజీ ముజీర్ అహ్మద్, మసీద్ ఇమామ్ ముఫీజుల్ రెహమాన్, సయ్యద్ అన్సర్, కమిటీ సభ్యులు ఇస్మాయిల్, షానవాజ్, ఉస్మాన్, ఖయ్యూం, ఖాదర్‌బాషా, మౌలాలీ, ఎస్‌కే జిలానీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిటీ నేతలు

ఎన్నో కుటుంబాలకు మేలు

నెల్లూరు రూరల్: జీఎస్టీ తగ్గింపుతో ఎన్నో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు మేలు జరుగుతుందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వాకాటి నారాయణరెడ్డి తెలిపారు. నగరంలో ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో ఎర్రబోలు రాజేష్, మండ్ల ఈశ్వరయ్య, గడ్డం విజయ్‌కుమార్ యాదవ్, యాకసిరి ఫణిరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వాకాటి నారాయణరెడ్డి

ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు

నెల్లూరు(టౌన్): 'ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది దేశానికి ఉపయోగపడేలా విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలి' అని పలువురు వక్తలు అన్నారు. మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఎన్టీఆర్ నగర్‌లోని జీఎస్సార్ కల్యాణ మండపంలో అప్సా ఆధ్వర్యంలో 250 మంది ప్రైవేట్ స్కూళ్ల ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ సమాజ మార్గదర్శకులుగా గురువులకు గొప్ప స్థానం ఉంటుందన్నారు. ప్రతి టీచర్ వినూత్నంగా ఆలోచిస్తూ నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలన్నారు. అనంతరం కలెక్టర్‌కు నిర్వాహకులు చిత్రపటం అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ నందన్, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కరరెడ్డి, అప్సా రాష్ట్రాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రాజు, జిల్లా గౌరవాధ్యక్షుడు చాట్ల నరసింహరావు, అధ్యక్షుడు కర్తం ప్రతాప్‌రెడ్డి, జిల్లా నాయకులు నందకిశోర్, ఆలీఅహ్మద్, సుబ్బయ్య, కొండారెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ ఆనంద్‌కు చిత్రపటం అందజేస్తూ..

➡ క్రాంతినగర్‌లోని మున్సిపల్ హైస్కూల్లో సర్వేపల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయులను సత్కరించారు. జిల్లా విశ్రాంత రెవెన్యూ అధికారి పెంచల్‌రెడ్డి మాట్లాడారు. మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వర ప్రసాద్, జయప్రకాష్, పాతూరి అన్నపూర్ణ, సుభద్రాదేవి, శివకుమార్, సతీష్‌చంద్ర, రాధాకృష్ణ, వాసుదేవరావు పాల్గొన్నారు.

➡ మాగుంట లేవుట్‌లోని విశ్వసాయి జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విశ్వసాయి విద్యాసంస్థల డైరెక్టర్ సత్యనారాయణ తదితరులను శాలువాతో సత్కరించారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

➡ **నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట):** వివేకానంద వాకర్స్ అసోసియేషన్‌లో ఉన్న టీచర్లు స్వర్ణ రమేష్‌బాబు, యు.కొండారెడ్డి, డీవీ సుబ్బరాజు, చంద్రమౌళిని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చింతల అమరేంద్రరెడ్డి, కార్యదర్శి పొన్నం రవిచంద్ర, కేఎంకే రెడ్డి, సుబ్బరామిరెడ్డి, ఖలీల్ బేగ్, డిస్ట్రిక్ట్ 203 ఎలెక్ట్ గవర్నర్ నలుబోలు బలరామయ్య నాయుడు, విజయమోహన్ నాయుడు, ఆరి ప్రసాద్, ఎస్వీ సుబ్బరాజు, దనయ్య పాల్గొన్నారు.

➡ స్టేడియం ప్రాంగణంలో ఏసీఎస్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని నిర్వహించారు. వాకర్స్‌లోని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కూచి గోవిందయ్య, మాల కొండయ్యను సన్మానించారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న మాచరాజు సుధాకర్, వెంకటయ్యను అభినందించారు. లెమన్ ట్రీ స్కూల్ అధినేత హరిప్రసాద్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఇంజినీర్ మాలేపాటి బాబురావు సహకారం అందించారు. వేలూరు రంగారావు, కిలారి తిరుపతి నాయుడు, బాసం శేషగిరిరావు, స్నేహ సురేష్, గాలి రఘురామ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

➡ ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో 36 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కిలారి శ్రీనివాసులునాయుడు, గువ్వల నారాయణ రెడ్డి, మాగంటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

➡ **నెల్లూరు రూరల్:** నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ సెంటర్ వద్దనున్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి విక్రమ సింహపురి గణేష్ ఉత్సవ సమితి, బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముక్కు రాధాకృష్ణ గౌడ్, కిరణ్ కుమార్, కిలారి నాగూర్ స్వామి, జీకే నాయుడు తదితరులు పాల్గొన్నారు.

➡ **నెల్లూరు(బృందావనం):** జెడ్పీ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పొదలకూరురోడ్డులోని జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు చెలంచర్ల భాస్కరరెడ్డి మాట్లాడారు. సభ్యులైన సీనియర్ విశ్రాంత ఉపాధ్యాయుల్ని సన్మానించారు. పీసీహెచ్ అల్లూరురాజు సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బోగోలు ఎంఈఓ జయమ్మ, హెచ్‌ఎం జ్యోతిర్మయిలు హాజరయ్యారు. ఆ సంఘం గౌరవాధ్యక్షుడు మెట్టు సుధాకర్‌రెడ్డి, ఇంకా తుంగా నారాయణరెడ్డిలు, రాణమ్మ తదితరులు పాల్గొన్నారు.

➡ భక్తవత్సలనగర్‌లోని పెన్షనర్స్ భవన్‌లో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (స్టేట్ గవర్నమెంట్ పెన్సనర్స్ అసోసియేషన్) జిల్లా శాఖ ఆధ్వర్యంలో టీచర్స్‌డేను నిర్వహించారు. ఆ సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు ఎస్.ఎంగొస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, సంఘం అధ్యక్షుడు డి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కోశాధికారి ఎస్వీ సుబ్బరాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వి.శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. పెన్షనర్స్ భవన్ నిర్మాణానికి విరాళం అందజేసిన వారి వివరాలతో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అతిథి గదుల్లోని ఏసీ ప్లాంట్‌ను వారు ప్రారంభించారు. 38 మంది విశ్రాంత ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు.

➡ **నెల్లూరు(వీఆర్సీసెంటర్):** నగరంలోని మాగుంట లేఅవుట్‌లో టీచర్లు నాసిన సురేంద్రబాబు, శెట్టిపల్లి వీర రవీంద్రబాబును పూర్వ విద్యార్థులు, వాకర్స్ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు వాయుగండ్ల రమేష్‌కుమార్, విద్యుత్ శాఖ ఈఈ శ్రీధర్, చల్లా శ్రీవాసరెడ్డి, మేమారెడ్డి (ఇరిగేషన్ శాఖ డీఈఈ), శ్రీధర్‌రాజు (విద్యుత్‌శాఖ అకౌంట్స్ ఆఫీసర్,) కృష్ణారావు (ఆర్టీసీ), దశరథరామిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, జనార్దనరెడ్డి (ఇరిగేష్ శాఖ) సుబ్బన్న శివయ్య (విద్యుత్ శాఖ) తదితరులు పాల్గొన్నారు.



టీచర్‌కు సన్మానం



ఏసీఎస్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



సత్యనారాయణకు సన్మానం



జ్యోతిర్మయిని సన్మానిస్తున్న నిర్వాహకులు



విశ్రాంత ఉపాధ్యాయులను సన్మానించిన మాజీ ఎమ్మెల్సీ తదితరులు



మాగుంట లేఅవుట్‌లో..



సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు నివాళి



ఏసీ స్టేడియంలో..